జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 23, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

# వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ మృతి



**-తాండూరు మాతా శిశు ఆసుపత్రిలో ఘటన**

**-ఆసుపత్రి ముందు గర్భిణీ బంధువుల ఆందోళన**

**తాండూరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :** -వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో అఖిల (23)అనే నిండు గర్భిణి మహిళా ప్రసవ వేదనతో వచ్చి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గర్భిణీ మహిళ బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం రావులపల్లి గ్రామానికి చెందిన అఖిల అనే మహిళా రెండవ ప్రసవం కోసం 10లో..



## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో
# అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

- నాలా పనులు పూర్తి చేయండి లేదంటే
- మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయకుండ - జిహెచ్ఎంసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో నాలాను పరిశీలించారు. నాలా పక్కనే ఉన్న ఇల్లు కూలిపోవడంతో దానిని కూడా పరిశీలించారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నాలాల పక్కన ఉన్న 3లో..

# బంజారా కాలనీ ముంచెత్తిన వరద నీరు

**ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



# గ్రామాల అభివృద్ధికి బిజెపి కృషి



చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి): గ్రామాల అభివృద్ధికి బిజెపి పార్టీ ఎంతో కృషి చేస్తుందని, గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలో ఎంపీ నిధులు 5 లక్షలతో నాంచేరి గ్రామం 5 లక్షలు కిష్టాపూర్ గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ వివరాలు2లో..

# కోర్టు కేసు వివాదంలో ఉన్నస్థలానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన అధికారులు

వివరాలు 7లో..



# హైదరాబాద్ వ్యాపారాన్ని విస్తరించిన సీడీకే యాభై వేల చదరపు అడుగుల కొత్త కేంద్రం ప్రారంభం

### హైదరాబాద్ ఆటోమోటివ్ రిటైల్ సాఫ్ట్వేర్ రంగంలో అగ్రగామి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**సంస్థ అయిన సీడీకే, హైదరాబాద్లోని తమ కార్యాలయానికి అదనంగా 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త కేంద్రాన్ని ప్రారంబి, ంచినట్లు ఇవాళ ప్రకటించింది. ఈ విస్తరణ ఉత్తర అమెరికాలో తమ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి అవసరమైన నైపుణ్యం, సాంకేతికతపై పెట్టుబడి పెట్టడానికి సీడీకేకి ఉన్న నిబద్ధతను నొక్కి చెబుతోంది. మాదాపూర్ లోని రహేజా మైండ్స్పేస్లో ఉన్న ఈ కేంద్రం, ఉత్పత్తిని వేగవంతం చేయడంతో పాటు వినియోగదారులకు మరింత సేవలను అందించనుంది. ఇది ఉత్తర అమెరికాలోని ఆర్%ఉ%డి, ఇన్నోవేషన్ బృందాలతో కలిసి పనిచేస్తూ.. సమగ్ర విధానాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ అత్యాధునిక కార్యాలయం ఉద్యోగుల మధ్య సహకారం, సృజనాత్మకత, శ్రేయస్సును పెంపొందించే విధంగా రూపొందించారు. ఇందులో ఓపెన్ వర్క్ స్పేస్లు, అత్యాధునిక సమావేశ గదులు, వినోద ప్రాంతాలు ఉన్నాయి. తద్వారా భారత్ అపారమైన ప్రతిభకు, నిరంతర ఆవిష్కరణలకు ఒక శక్తి కేంద్రమని సీడీకే మరోసారి స్పష్టం చేసింది. మా వినియోగదాంలకు మరింత సౌలభ్యాన్ని అందించడానికి, నైపుణ్యాలను ఉపయోగించుకునేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నాం అని సీడీకే ఇండియా ఎండీ సందీప్ కుమార్ జైన్ అన్నారు. ప్రపంచ స్థాయి వాతావరణాన్ని కల్పించడం ద్వారా, ముఖ్యంగా అధునాతన ఏఐ సాంకేతికతలో ప్రతిభావంతులను ఆకర్షిస్తాం. అలాగే, ఆటోమోటివ్ రిటైల్ అనుభవాన్ని పునర్నిర్వచించే సీడీకే సొల్యూషనను నిర్మించడంలో మా బృందాలకు కీలక పాత్ర పోషించడానికి అధికారం ఇస్తాం అని వివరించారు. ద్వారా, ముఖ్యంగా అధునాతన ఏఐ సాంకేతికతలో ప్రతిభావంతులను ఆకర్షిస్తాం. అలాగే, ఆటోమోటివ్ రిటైల్ అనుభవాన్ని పునర్నిర్వచించే సీడీకే సొల్యూషనను నిర్మించడంలో మా బృందాలకు కీలక పాత్ర పోషించడానికి అధికారం ఇస్తాం అని వివరించారు. సీడీకే హైదరాబాద్ కార్యాలయం... డీలర్లకు మరింత సులభంగా, సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడే కొత్త సాఫ్ట్వేర్లను రూపొందించడంపై దృష్టి పెడుతుంది. ఈ బృందం సీడీకే డీలర్షిప్ ఎక్స్పీరియన్స్ ప్లాట్ఫారమ్ను మెరుగుపరచడంపై పనిచేస్తుంది. దీని ద్వారా డీలర్లు తమ కస్టమర్లకు మెరుగైన సేవలను అందించగలరు. ఈ కార్యాలయంలోని బృందాలు ఉత్తర అమెరికాలోని సిడికె బృందాలతో కలిసి పనిచేస్తాయి. దీనివల్ల కంపెనీ మొత్తం ఒకే లక్ష్యంతో, కస్టమర్లకు సమర్థవంతమైన పరిష్కారాలను అందించగలుగుతుంది.

# బంజారా కాలనీ ముంచెత్తిన వరద నీరు

### ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కాలనీ మొత్తం నీటిలో మునిగిపోయింది. దీంతో కాలనీలో నివసించే వృద్ధులు మహిళలు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ తో కలిసి బంజారా కాలనీకి చేరుకొని మోకాళ్ళ లోతు నీటిలో నడుచుకుంటూ వెళ్లి బాధితులను పరామర్శించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బాధితులకు తాము అండగా ఉంటామని అధైర్య పడవలసిన అవసరం ఏమీ లేదని వారికి భరోసా కల్పించారు. అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ బాధితులకు తక్షణ సాయం కింద 20 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు వారికి భోజన సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఇంజాపూరం నుండి వచ్చే వరద నీటి ప్రవాహం వల్లే బంజారా కాలనీ నీట మునిగిందని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అతి త్వరలోనే నూతన ట్రంక్ లైన్ పనులు ప్రారంభించడం జరుగుతుందని, ఆ పనులు సకాలంలో పూర్తి అయితే బంజారా కాలనీవాసులకు ఇబ్బందులు తొలగినట్లే అన్నారు. ఏ సమయంలోనైనా ఏ అవసరం ఉన్న తాను అందరికీ అందుబాటులో ఉంటానని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామా తిరుమలరెడ్డి, గుడాల మల్లేష్, భాస్కర్ సాగర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి బిజెపి కృషి

- మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం
- ఎంపీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రత్నం





**చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్ధికి బిజెపి పార్టీ ఎంతో కృషి చేస్తుందని, గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలో ఎంపీ నిధులు 5 లక్షలతో నాంచేరి గ్రామం 5 లక్షలు కిష్టాపూర్ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి బిజెపి పార్టీ కృషి చేస్తుందని అన్నారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధి కొరకు ఎంపీ లాండ్స్ నుంచి నిధులను కేటాయిస్తుందని గుర్తు చేశారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్, మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి, ధార్మిక శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, కుంచం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, శర్వలింగం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొబ్బిలి కుమార్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ గౌడ్, ఉమా శంకర్ రెడ్డి, రిషికేష్ గౌడ్, అభిలాష్ రెడ్డి, ఆంజనేయులు, జైశంకర్ గౌడ్, రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బర్ల కృష్ణ, శ్రీనివాస్, మనోహర్, మధుసూదన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, జయసింహా, శ్రీశైలం, సత్తయ్య, మహేందర్, జైపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పెద్దోళ్ల కృష్ణ, సాయి, జె సింహారెడ్డి, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు

## నూతన భాగ్యలక్ష్మీ జువెలర్స్ షాప్ ను ప్రారంభించిన జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేపిహెచ్ బి కాలనీ ఎమ్ఐజి –4, ధర్మారెడ్డి కాలనీ లో సురునార్ హనుమంత్ యాదవ్, బొంత వెంకట రమణ యాదవ్ ఆహ్వానం మేరకు నూతన భాగ్యలక్ష్మీ జువెలర్స్ షాప్ ప్రారంభోత్సవానికి కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుపాద్ నాథ్ ట్రస్టు ఆశ్రమం వారు కె. వెంకటేశ్వర స్వామీజీ, ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, సుర్నర్ యాదవ్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ లో అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

### మహిళలతోపాటు కోలాటమాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**బాలానగర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఎంగిలి పూల బతుకమ్మ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో కోలాటమాడి వారిని ఉత్తేజపరిచారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు బతుకమ్మ ఆడి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్, నరేంద్ర చారి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుతాడి రాములు, కంచి బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, నసీర్ భారీ సంఖ్యలో కార్యకర్తలు, మహిళా సోదరమణులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా పండుగలను ఘనంగా జరుపుకోవాలి

### పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ, దసరా పండుగలను ఘనంగా జరుపుకోవాలని పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఉట్ల చంద్ర రెడ్డి తెలిపారు. ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బస్తీలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేస్తున్న హైమాస్ట్ ఎల్ఈడి లైట్ల పనులను సోమవారం ఆయన దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రోజు సాయంత్రం మహిళలు నిర్వహించే బతుకమ్మ సంబరాల్లో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే తక్షణమే పరిష్కరిస్తానని చంద్రారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, దాకూరు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడరుగా తాళ్ళపల్లి శివ కుమార్



**మేడ్చల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** మేడ్చల్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి శివకుమార్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా సోమవారం నియమితులయ్యారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని సీనియర్ సివిల్ కోర్టు, అందుకు సమానమైన కేడర్ ఉన్న ఇతర కోర్టులకు న్యాయవాది తాళ్లపల్లి శివ కుమార్ ను. అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా, ప్రభుత్వం తరపున సివిల్ కేసులను పరిశీలించడానికి నియమిస్తూ ఆ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా న్యాయవాది శివకుమార్ సన్నిహితులు, స్నేహితులు మేడ్చల్ పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

## మాధవ నగర్ లో దేవీ నవరాత్రి ఉత్సవాలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా శ్రీరామ్ సేన యూత్ నిర్వాహకులు శేఖర్ రెడ్డి మనోహర్ కార్తీక్ ముదిరాజ్ భావేష్ కుమార్ దీపక్ ముదిరాజ్ చైతన్య రెడ్డి బన్నీ వారి ఆధ్వర్యంలో దుర్గామాత పూజా కార్యక్రమం లో ఈరోజు మొదటి రోజు పూజా కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించినారు ఈ యొక్క కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ గోగు శేఖర్ రెడ్డి ఎమ్మ భాష బత్తుల శ్రీనివాస్ రెడ్డి మరియు మహిళా సోదరిమణులు మద్ది సురేఖ రెడ్డి ఊరుకొండ రమాదేవి బి అనిత రెడ్డి జ్యోతి రెడ్డి గోగు వానిరెడ్డి ఆండాలు సైదమ్మ మొదలగు భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## బంజారా కాలనీ వాసులకు భరోసా కల్పించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** భారీ వర్షాల వల్ల నీట మునిగిన కాలనీలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించి బాధితులకు అండగా మేముంటాం అంటూ భరోసా కల్పించారు. సోమవారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి కాలనీ మొత్తం జలమయంగా మారిపోయింది. కాలనీలో వరద నీరు ఇళ్లలోకి ఇచ్చేది వంట పాత్రలు నిత్యవసర సరుకులు నీట మునిగిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి భారీగా వరద నీరు పారుతున్న లెక్కచేయకుండా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ తో కలసి పర్యటించి బాధితుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళ్లెం మాట్లాడుతూ ఎవ్వరు అధైర్య పడవలసిన అవసరం లేదని బంజారా కాలనీలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు తాము అండగా ఉంటామన్నారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు భూగర్భ డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వరద నీటితో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు అన్ని విధాలుగా సాయం అందించాలని జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ కు ఆయన విజ్ఞప్తి చేశారు. మరికొన్ని రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎగువన ఉన్న బి.ఎన్.రెడ్డి నగర్ వనస్థలిపురం ఇంజాపూర్ చెరువు నుండి హయత్ నగర్ లోకి భారీగా వర్దని చేరుతుందని లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా వరద నీటిని మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే తనకు సమాచారం అందించాలని బంజారా కాలనీవాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ దామోదర్, హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, జంజియా నాయక్, వస్పరి వెంకటేష్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, బాలు నాయక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత

### అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** :శేర్లిం గంపల్లి నియోజక వర్గం హైదర్ నగర్ డివిజ న్ లోశరన్నవరాత్రి మొదటి రోజు శ్రీ బాలాత్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అమ్మవారిని దర్శించు కున్నారు. అమ్మవారి అశీసులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శరన్నవరాత్రి ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

### నాలా పనులు పూర్తి చేయండి లేదంటే మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం
### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో నాలాను పరిశీలించారు. నాలా పక్కనే ఉన్న ఇల్లు కూలిపోవడంతో దానిని కూడా పరిశీలించారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నాలాల పక్కన ఉన్న ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవాలని సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినా అధికారులు పనులను మాత్రం మూడేళ్లయిన పూర్తి చేయకపోవడంపై మండిపడ్డారు. నాలాను కబ్జా చేస్తున్న అధికారులు చూస్తూ ఊరుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వెంటనే ఖబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిధులున్నా పనులు చేయకపోగా నాలా స్థలాలు ఖబ్జా అవుతుంటే కూడా పట్టించుకోకపోవడం ఏమిటని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

**జోనల్ కమీషనర్ ను కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



నాలా నిర్మాణ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెల 10 న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జోనల్ కమిషనర్ కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం హయాంలో పనులను, నిధులను మంజూరు చేసినా ఇంతవరకు పనులను పూర్తి చేయడం లేదని తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లాపూర్ డివిజన్, బాలాజీనగర్ డివిజన్, బాలానగర్, ఫతే నగర్ డివిజన్ లలో నాలా రిటైనింగ్ వాల్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం విడాలని అన్నారు. పలువురు కాలనీ వాసులతో ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించారు.

# మానవాళికి ప్రాణవాయువు అందిస్తున్న చెట్లను పరిరక్షించి కాలుష్యాన్ని తగ్గిద్దాం

### -కూకట్ పల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** ప్రజలందరికీ ప్రాణవాయులందిస్తున్న చెట్లను వారి స్వలాభం కోసం ప్రకటనల బోర్డలను చెట్లకు మూలలు కొట్టడం, బ్యానర్లు కట్టడం వంటివి చేయడం దుర్మార్గమైన చర్య అని కూకట్ పల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, వివేకానంద నగర్ బీజేపీ అధ్యక్షుడు వంశీ రెడ్డి పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వంశీ రెడ్డి ఆధ్వర్యంలో సేవ పక్వార్ కార్యక్రమాలలో భాగంగా నేడు వివేకానంద నగర్ డివిజన్ లో ఉన్నటువంటి చెట్లకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వాటికి కొట్టిన మేకులను, చెట్లకు చుట్టిన వైర్లను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి పర్యావరణం కాపాడడానికి చెట్లు ఎంతోగానో దోహదపడుతున్నాయని వాటిని ఇలా నాశనం చేయడం మంచి పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రతి ఒక్కరు వాటిని కాపాడుతూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గతంలో వచ్చిన కరోనా వ్యాధితో సరైన ప్రాణవాయువు అందకపోవడం చేత ఎంతోమంది ప్రాణాలు విడిచారని అలాంటి ఘటనలను పునరావృతం కావద్దు అంటే చెట్లను పరిరక్షించి కాలుష్యాన్ని తగ్గించాలి వారు పిలుపునిచ్చారు.




## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి పూజా కార్యక్రమంలో చిలుక దంపతులు

అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి) దసరా పండుగ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక లాస్య మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అ–ర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు.



# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర నాయకత్వంపై, శేరిలింగంపల్లి ప్రజలందరిపై ఉండాలి

### -టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :**శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆలయ ద్వారం పూజ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నియోజకవర్గం నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, పట్వారీ శశిధర్, రవి, జిల్లా గణేష్, ప్రభాకర్, సమ్మ రెడ్డి, సంగమేష్, రెహ్మాన్, శివ, వాసు, తిరుపతి, మోహన్ రెడ్డి, శ్రీనువాస్ గౌడ్, మహిళా కాంగ్రెస్ శ్రీదేవి, శిరీష సత్తూర్, మానెమ్మ, అరుణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తారానగర్ వెంకట్ రెడ్డి కాలనీ లో ఘనంగా బతుకమ్మ ఆటపాటలు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారా నగర్ లో ఎల్లమ్మ, మల్లన్న స్వామి ఆలయము దగ్గర తారా నగర్ కాలనీ వాసులు ఘనంగా బతుకమ్మ పండుగ నిర్వహించారు. తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అమావాస్య రోజు నుండి ప్రారంభమవుతుంది. తొమ్మిది రోజులపాటు గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ అమ్మవారిని పూజిస్తారు. బతుకమ్మను పే ర్చడానికి అందమైన రంగురంగుల పూలను పేర్చి పూలలో ప్రధానంగా తంగేడు గునుగు తామర చామంతి బంతి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చుతారు. తారా నగర్ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ప్రతి మహిళా ప్రత్యేక వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. మహిళలు డీజే పాటలతో ఆటపాటలతో బతుకమ్మ తొలి రోజును ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ,తెలంగాణ రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఐక్యం, సంపద నింపాలని తారా నగర్ వెంకట్ రెడ్డి కాలనీ నివాసితులు ఘనంగా కోరుకున్నారు. మహిళలు బతుకమ్మను చెరువులో సాగనంపి వయనాలు ప్రసాదాలు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. ఇలాగే తొమ్మిది రోజులు అమ్మవారి ఆటపాటలతో ఆనందాలతో ఈ బతుకమ్మ పండుగను నిర్వహించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, కృష్ణవేణి, భవాని లక్ష్మి, మధు,సోనీ, దుర్గా, సత్యమ్మ, విజయలక్ష్మి, సంధ్య, ఈశ్వరమ్మ,లతా,రోజా కవిత, ఉమా, లక్ష్మి రాధిక,రజిని,అంబిక రెడ్డి,ఆశ్రిత,ఆద్య, ఆకాంక్ష, వైష్ణవి, శివశ్రీ, వాసవి, హర్షిత, వర్షిత,హెన్ స్నిక, తనుశ్రీ,విద్యు, ఆద్య, హర్షిని, తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారబోస్తే కఠిన చర్యలు

### - హాస్టల్ నిర్వాహకులకు జరిమానా



**మేడ్చల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** చెత్తను ఎక్కడపడితే సాహించేది లేదని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని వేణు బాయ్స్ హాస్టల్ లోని చెత్తను బహిరంగంగా పారేసి కాల్చివేస్తున్న హాస్టల్ నిర్వాహకులపై మునిసిపల్ అధికారులు సోమవారం 15,000 రూపాయల జరిమానాను విధించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ ఈ తరహా చర్యలు మానవ జీవన ప్రమాణాలను, ప్రాకృతిక వనరులను కాపాడటానికి ముఖ్యమైనవన్నారు. మున్సిపల్ నిబంధనలను అతిక్రమిస్తూ పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ చెత్తను పారవేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా ఆరోగ్యం దృష్ట్యా పర్యావరణాన్ని గౌరవించాల్సిన అవసరం అందరికి ఉందని అన్నారు. హాస్టల్స్ మరియు వ్యాపార సంస్థల నిర్వాహకులు పర్యావరణ మార్గదర్శకాలను పాటించడం అతి ముఖ్యమని తెలిపారు. పట్టణంలో రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త పారవేయకుండా డోర్ టూ డోర్ చెత్త సేకరించే మునిసిపల్ వాహనాలలో చెత్తను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ చందర్, మునిసిపల్ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు..

# మేడ్చల్ పట్టణంలో రోడ్లు జలమయం

**మేడ్చల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి): మేడ్చల్** మున్సిపల్ పట్టణ కేంద్రంలో బుధవారం సాయంత్రం పడిన వర్షానికి పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లు, ఇళ్లు, ప్రధాన రోడ్లు సైతం చెరువులను తలపించేలా కమిపిస్తున్నాయి. వాహనాలు, ప్రయాణికులు వెళ్లడానికి వీలు లేకుండా చెరువుల వలె దర్శనమిస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా పట్టణంలోని ఇంద్ర నగర్ కాలనీ వద్ద తేలికపాటి వర్షానికి రోడ్లు చెరువులోని తలపిస్తున్నాయని మున్సిపల్ అధికారులు ఈ సమస్యని పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.




# మాకు సాయం చేయండి సారు



నిన్న పడిన భారీ వర్షాలకు గాను హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారకాలనీ పూర్తిగా నీట మునగడం జరిగింది.దానిలో భాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఉదయం నుంచి అన్ని విభాగాల అధికారులను సమన్వయపరచుకుంటూ బాధితులకు తక్షణసాయం క్రింద 20 వేల రూపాయలు ఇవ్వాలని అలాగే వారికి భోజన సౌకర్యం కల్పించాలని తెలిపారు.అలాగే మీద ఉన్న ఇంజపూర్ నుండి వచ్చే వరదనీటి ప్రవాహం వల్లే ఇట్టి బంజారబస్తీ మునిగిపోయింది అని అన్నారు.నూతన ట్రంక్ లైన్ అతి త్వరలోనే ప్రారంభం కావడం జరుగుతుంది అని అట్టి పనులు సకాలంలో పూర్తి అయితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,గుడాల మల్లేష్,భాస్కర్ సాగర్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణా ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ అకునూరి మురళిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్కనాగరాజు



**బాలానగర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :**రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్, తెలంగాణా రాష్ట్ర ఎడ్యుకేషన్ కమీషన్ చైర్మన్ అకునూరి మురళిని హైదరాబాద్ నగరంలో ఉన్న వారి కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం (ఎ.ఐ.ఎ.వై.యస్) అధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గం ఐ. యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారితో ఎడ్యుకేషన్ సిస్టంలో ఉన్న సమస్యల పై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో సురేష్, నాగార్జున పోలెపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

### శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి దర్శనము



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్ బి ఐ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా మాత ఆలయములలో నవరాత్రులలో మొదటి రోజైన నేడు ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారములో దర్శనమిచ్చారు.వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారుభక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలని అన్నారు.రేపు రెండవ రోజున శ్రీ గాయత్రి దేవి అలంకారములో దర్శనమివ్వనున్నారు అని అన్నారు

## భక్తిశ్రద్ధలతో దసరా నవరాత్రులు జరుపుకోవాలి....



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** దసరా శరన్నవరాత్రులు ప్రజలు భక్తి శ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్య క్షులు జంపన ప్రతాప్ కోరారు. శరన్నవరాత్రి మహోత్సవం పురష్కరించుకుని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీదేవి నల్లపోచమ్మ,కడక్ పుర సిద్ధిదాత్రి ఆలయాలలో సోమవారం కుటుంభసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయాల అర్చకులు ఆయనకు తీర్ధప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఈ నవరాత్రులలో ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయాల వద్ద భక్తులు సమయమనం పాటించి పూజలలో పాల్గొనాలని కోరారు. ఈ కార ్యక్రమంలో అర్చకులు శ్రీనివాస్,శశి,బిట్టు,శ్రీనివాస్,శ్రావణ్ కుమార్,ఉన్ని కృష్ణన్,ప్రేం కుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామములో నవరాత్రి బతుకమ్మ,దసరా ఉత్సవాలు





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** శిల్పారామం మాదాపూ ర్ లో నవరాత్రి, బతుకమ్మ, దసరా ఉత్సవాలు సారీస్ అఫ్ ఇండియా మేళాను నిర్వహిస్తున్నారు .పోచంపల్లి, నారాయణపేట,గద్వాల్, ఉప్పాడ, పటోళ్ల, కోట, తస్సార్,జాంధా నీ,భాగ ల్పూరి,ఉప్పాడ, మొదలైన రకాల చీరలు మహిళలకోసం ఏర్పాటుచేశారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతు కమ్మ ను పేర్చి ఆడుకున్నారు. సోమవారం సాయ ంత్రం సాంస్కృతిక కార్యక్రవాలలో భాగంగా లలిత పాటలు,లలిత నవ రూపిణి నృత్య రూపకం ఏర్పాటు చేసారు. చంద్రబాల, ఫణిబాల శిష్య బృందం అంబ కృతులను ఆలపించారు. మ్రిదంగం పై శ్రీ వెంకటేష్ సహకరించారు. శ్రీమతి సుందరి రవిచంద్ర శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో దేవి నవరూపిణి నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. నివేదిత, వైష్ణవి, వరుని,హంసిని, కావ్య, భార్గవి శ్రేయ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు వినతి




**మేడ్చల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో నూతన ట్రాన్స్ పారాంలను ఏర్పాటు చెయాలని రావల్ కోల్ సబ్ స్టేషన్ లైన్ మెన్ అశోక్ కు సోమవారం సీపీఎం పార్టీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ రావల్ కోల్ గ్రామంలో కరెంటు సమస్య చాలా తీవ్రంగా ఉందని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిందిగా కోరారు. చిన్నపాటి వర్షాలకు, ఈదురు గాలులకు ఇలా ప్రతి చిన్న చిన్న విషయాలకు కరెంటు తీయడం అనేది సర్వసాధారణంగా మారిందన్నారు. రావల్ కోల్ చాలా పెద్ద గ్రామమని, ఈ గ్రామంలో రోజు ఏదో ఒక సమస్యతో కరెంటు పరంగా ఉండడం అనేది జరుగుతుందన్నారు. ఇలాంటి సందర్భంలో చిన్న సమస్య వల్ల ఊరు మొత్తం కరెంటు తీయడం వలన అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామంలో కొన్ని ట్రాన్స్ పారాంలను ఏర్పాటు చేస్తే చిన్న సమస్యకు ఊరు మొత్తం కరెంటు తీసేటటువంటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. వెంటనే నూతన ట్రాన్స్ పారాంలను అవసరాన్ని బట్టి ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఏదైనా సహకారం కావాల్సి వస్తే గ్రామ ప్రజలుగా ముందుండి సహకారం అందిస్తారని తెలియజేశారు. అనంతరం విద్యుత్ శాఖ లైన్ మ్యాన్ అశోక్ మాట్లాడుతూ సమస్యను ఏఈ దృష్టికి తీసుకువెళ్తామని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి కొమురయ్య, నాయకులు పూజ, హాకిమ్, గ్రామస్తులు అశోక్, నర్సింహాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** బతుకమ్మ పండుగ సందర్భంగా తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ... ఈ ఏడాది సెప్టెంబర్ 21 పెత్ర అమావాస్య రోజు నుంచి ఘనంగా ప్రారంభం కానుంది. 9 రోజుల పాటు గౌరీదేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. ఈ నేపథ్యంలో తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా అమ్మవారిని పూజిస్తారు. బతుకమ్మను పేర్చడానికి ముందు రోజే ఆడవాళ్లు పొలాలు,చెట్లు, గట్లు తిరుగుతూ అందమైన రంగు రంగుల పూలను కోసి తీసుకొస్తారు. మొదటి రోజున బతుకమ్మను పేర్చే పూలలో ప్రధానంగా తంగేడు, గునుగు, తామర, చామంతి పూలు, బంతి పూలు, సీత జడలు ఎక్కువగా ఉపయోగిస్తారు. మొదట తంగేడు పూలు అమర్చిన తర్వాత రంగుల ఆధారంగా ఇతర పూలను అమరుస్తారు. అయితే.. ముందు రోజే తెంపుకొచ్చిన ఈ పూలను వాడిపోకుండా నీటిలో వేసి



ఉంచుతారు.. ఇలా చేయడం వల్ల పూలు నిద్ర చేస్తాయి. అందుకే వీటితో అమర్చే బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ అంటారని అన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గం బొల్లారం 8వ వార్డులోని గంగపుత్ర సంఘం కార్యాలయం నుండి కార్గిల్ వార్ రామచంద్ర విగ్రహం వరకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రత్యేక నిధులు 97లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రోడ్డు ఎన్నో సంవత్సరాల నుండి నిర్లక్ష్యానికి గురైందని,రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు ద్వారా చేపడుతున్న ఈ రహదారి నిర్మాణం వలన ఈ ప్రాంత వాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం నుండి మరిన్ని ప్రత్యేక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం ఈనెల 10న నిర్వహించిన కంటోన్మెంట్ వాణి వినతుల పరిష్కారం,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బస్తీలలో,కాలనీలలో వరదలతో వచ్చిన ఇబ్బందులపై కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో సిఈఓ మధుకర్ నాయక్,హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి దేవేందర్,వాటర్ వర్క్స్ విభాగం అధికారి రాజ్ కుమార్,అదేవిదంగా క్రిస్టియన్ సెమెట్రీ గురించి డిఫెన్స్ ఎస్టేట్ అధికారి దినేష్ రెడ్డిలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,కదిర్వన్,బాలరాజు,రామ్,శ్రీనివాస్,ప్రేమ్,హయత్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో దేశం అగ్రగామిలో ఉండడమే మోదీ లక్ష్యం

**- మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్**

**- ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహణ**

**- స్వచ్ఛత నినాదంతో ఓ అడుగు ముందుకు వేద్దాం**

**యాచారం, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్వచ్ఛభారత్ నిర్వహించి ఆసుపత్రి ఆవరణలోని వాటర్ ట్యాంక్ వద్ద పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడమే స్వచ్ఛ భారత్ లక్ష్యం అన్నారు. స్వేచ్ఛదనంలో, పరిశుభ్రతలో, దేశాన్ని అగ్రగామీలో నిలిపాలన్నదే ప్రధాని మోదీ సంకల్పం అన్నారు. స్వచ్ఛత నినాదంతో ఒక అడుగు ముందుకు వేద్దామని పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండడం వల్లే స్వచ్ఛభారత్ లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. ప్రధానంగా ఇండ్ల ఆవరణలోను, అన్ని బహిరంగ ప్రదేశాల్లోనూ స్వచ్ఛత, పారిశుధ్యం మరింత సంతరించుకునేలా స్వచ్ఛభారత్ భారత్ లక్ష్యాలు అన్నారు. స్వచ్ఛభారత్ లో అందరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి మాజి అధ్యక్షులు తాంద్ర రవీందర్, సీనియర్ నాయకులు గోగికర్ రమేష్, ఆంబోజి జగదీశ్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్, ,నారిమల్ల రమేష్, నడుకుడి కృష్ణ, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 8వ వార్డు బొల్లారంలోని డౌటన్ బజార్ నుండి లాన్స్ నాయక్ ఎంవై రామచందర్ స్థూపం బొల్లారం బస్ స్టాండ్ వరకు ప్రభుత్వ ప్రత్యేక నిధులు 97లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద,ఎమ్మెల్యే శ్రీగణేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా బస్తీలో పర్యటించి బస్తీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. అదేవిదంగా సూర్య హౌసింగ్ సొసైటీ,కారా?నా 6వ వార్డులో కాలనీవాసులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వారి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతు భూగర్భ డ్రైనేజీ,రోడ్డు నిర్మాణ పనులను రాబోయే బోర్డు సమావేశంలో మంజూరు చేయించి,పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో కాలనీ మిగతా అభివృద్ధి కార్యక్రమాలను విడతల వారీగా చేపడతామని,అవసరమైతే ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో నిధుల కేటాయింపుకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని1వ వార్డు బోయినపల్లిలో శ్రీ సిద్ధిధాత్రి దుర్గాభవాని దేవాలయం 31వ దసరా శరన్నవరాత్రి మహెూత్సవ సమహ్వానంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకొని ఆలయ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఉపేందర్,కార్యదర్శి విజయ్ కుమార్,జెకె సోమయాజులు,హేమంత్ రావు,డి రుషికేష్,గౌతం జైన్,మునిందర్,విశ్వేశ్వరరెడ్డి,సందీప్ ఆగ్రవాల్,అజయ్ జైన్,నాయకులు వి రవీందర్ రెడ్డి,బాణాల శ్రీనివాస్ రెడ్డి,వార్డు అధ్యక్షుడు ప్రతిక్ జైన్,పింజర ప్రవీణ్,కుమార్,సీనియర్ నాయకులు ధనుంజయ్ చారి,జెవి నర్సింగ్ రావు,కిరణ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై అసంపూర్తి నిర్మాణాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు..



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి పాత కళ్యాణి థియేటర్ వద్ద రోడ్డుపై డ్రైన్ నిర్మాణం కోసం తవ్విన గుంతలో భారీ లోడుతో వెళు ్తన్న బొలెరో ట్రాలీ వాహనం కూరుకు పోయింది. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి డ్రైన్ నిర్మాణం కోసం తవ్విన గుంతలో వాహనం కూరుకుపోయింది. వర్షం నీటితో నిండిన కాల్వ పైనుండి వాహనం వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. బొలెరో వాహనం కాకుండా ఏదైనా ద్విచక్ర వాహనం వెల్లినట్లయితే ప్రాణాపాయమే ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ఉదయం అటుగా వెళుతున్న వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కంటోన్మెంట్,జిహెచ్ఎంసి అధికారుల సమన్వయ లోపం కారణంగానే డ్రైన్ నిర్మాణంలో ఆలస్యం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం డ్రైన్ నిర్మాణం కోసం జిహెచ్ఎంసి అధికారులు నిర్మాణాలు చేపడుతుండగా కంటోన్మెంట్ అధికారులు అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అక్కడికి వెళ్లి కంటోన్మెంట్ సిఈఓ కు లెటర్ వ్రాసి పనులు చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. ఆనాటి నుండి నిర్మాణ పనులు నిలిచిపోయి రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులు,స్థానిక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. అధికారుల సమన్వయ లోపం కారణంగా తాము ఇబ్బందులు పడాల్సిన అవసరం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలంలో పైప్రాంతాల నుండి వచ్చే వరదనీటి ఉధృతి ఎక్కువగా ఉంటుండడంతో ఆయా ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లోని లోతట్టు ప్రాంతాలను ముంపు భారినుంచి తప్పించేందుకు ఆర్ఆర్ నగర్ నుండి నిర్మించిన బాక్స్ డ్రెయిన్ ను బోర్డు పరిధి శివారులోని హర్షవర్ధన్ కాలనీ పార్కు వద్దనున్న చిన్నపాటి నాలాలో కలపడంతో సమస్య మరింత ఎక్కువైంది. దీంతో డివిజన్ పరిధిలోని శివారులో ఉన్న కుమ్మరి బస్తీకి సంబంధించి చిన్నగా ఉన్న ప్రధాన పైపులైను బదులు జలమండలి భారీ పైపులైనను నిర్మిస్తుంది. దాన్ని తీసుకువచ్చి కంటోన్మెంట్ శివారులోని మ్యాన్ హెూలులో కలుపుతుండగా ఈ పనులను ఈనెల12న కంటోన్మెంట్ బోర్డు శానిటెరీ ఇన్ స్పెక్టర్ అశు తోష్ చౌహాన్ పనులను అడ్డుకున్నారు. ఇప్పటికైనా నాలా నిర్మాణం పనులు అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

## -బుద్వేల్ రైల్వే స్టేషన్ లో ఆధ్యాత్మిక వాతావరణం





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ భవనంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాలత్రీపుర సుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాల ధరించారు. ఈ ఉత్సవాలు అక్టోబరు 2వ తేది వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మొదటి రోజు బాలాత్రిపుర సుందరిదేవి అకారంతో మొదలైన ఉత్సవాలు రెండవ రోజు గాయత్రి దేవి. అన్నపూర్ణ దేవి, శ్రీ కాత్యాయినీ దేవి, మహా లక్ష్మీదేవి, లలిత త్రిపుర సుందరి దేవి, మహా చండిదేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిసాసురవమర్దిని దేవి. రాజరాజేశ్వరి దేవిగా ప్రతి రోజు అమ్మవారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తీపెద్దలు, యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## -హాజరైన ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్, డెవలప్‌మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారు డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్(టిటిఎ) న్యూ జెర్సీ చాప్టర్ ఆధ్వర్యంలో న్యూయార్క్ నగరంలో ఘనంగా బతుకమ్మ పండుగను నిర్వహించిన్నట్లు టిటిఎ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికా అంతటినుంచి వచ్చిన 3 వేలకు పైగా తెలుగు కుటుంబాలు ఈ వేడుకల్లో పాల్గొని, తెలంగాణ వాతావరణాన్ని తలపించేలా ఉత్సాహభరితంగా జరుపుకున్నట్లు చెప్పారు. పూలతో చేసిన బతుకమ్మలతో, పాటలతో, నృత్యాలతో తెలంగాణ సాంస్కృతిక వైభవం వెల్లివిరిసిందన్నారు. భారత్ నుండి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్, డెవలప్‌మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారు డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని టిటిఎ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే ప్రొ. డా. రెగట్ట రవీంద్ర రెడ్డి, సమా అమరేందర్ రెడ్డి లు హాజరై వేడుకలను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకలు తెలంగాణ సాంస్కృతిక గౌరవాన్ని, ఏకత్వాన్ని ప్రతిబింబిస్తూ, యువతరాన్ని తమ సంప్రదాయాలను సజీవంగా ఉంచేందుకు ప్రేరేపించాయన్నారు.

# 27న డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** ఈనెల 27న రసూల్ పుర నారాయణ జోపిడిలో 288,సిల్వర్ కాంపౌండ్ లో 40 ఇండ్లు మొత్తం 328నూతన డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఈ సందర్బంగా ఇండ్ల సముదాయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. ఈనెల 27న ఇండ్లు పంపిణీ చేస్తున్నందున ఒకరోజు ముందే పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని సంబందిత కాంట్రాక్టర్,అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గృహ నిర్మాణ,రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ పలువురు ఎంపి లు,ఎమ్మెల్సీలు హాజరవుతున్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులలో ఎటువంటి తారతమ్యం లేకుండా వారి వయస్సును,ఆరోగ్య కారణాలను దృష్టిలో పెట్టుకుని ఇండ్ల కేటాయింపు ఫ్లోర్ ల వారీగా పారదర్శకంగా కేటాయించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట జిహెచ్ఎంసి హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్,డిఈ సంధ్య,ఎఈ మహేష్,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఎడిఈ నాగరాజు,తహసీల్దార్ పాండు నాయక్,కంటోన్మెంట్ అధికారి శశాంక్,కాంగ్రెస్ నాయకులు శాంసన్ రాజు,నరేష్,నయీం,మల్లేష్,గౌస్, గఫార్ తదితరులు ఉన్నారు.

# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర నాయకత్వంపై శేరిలింగంపల్లి ప్రజలందరిపై ఉండాలి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ఏర్పాటు చేయనున్న ఆలయ ద్వారం పూజ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,నియోజకవర్గం నాయకుల ు,స్థానిక ప్రజలతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,పట్వారీశశిధర్,రవి,జిల్లా గణేష్,ప్రభాకర్,సమ్మరెడ్డి ,సంగమేష్,రెహ్మాన్,శివ,వాసు,తిరు పతి,మోహన్ రెడ్డి,శ్రీనువాస్ గౌడ్, మహిళా కాంగ్రెస్ శ్రీదేవి, శిరీష సత్తూర్,మానెమ్మ,అరుణ ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఫిషరిస్ట్ డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సేక్రటరీగా పాశం నర్సింహా

**పాశం నర్సింహా కు నియామక పత్రం అందజేసిన తెలంగాణ ఫిషరిస్ట్ డిపార్ట్మెంట్ చైర్మన్ మెట్టు సాయికుమార్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రవిరాల గ్రామానికి చెందిన పాశం నర్సింహా తెలంగాణ ఫిషరిస్ట్ డిపార్ట్మెంట్ స్టేట్ జెనరల్ సేక్రటరీగా తెలంగాణ ఫిషరిస్ట్ డిపార్ట్మెంట్ చైర్మన్ మెట్టు సాయికుమార్ చేతుల మీదుగా నియామక పత్రం పాశం నర్సింహా కి అందచేశారు. మెట్టు సాయికుమార్ కి గంగపుత్రు లు అందరూ ధన్యవాదములు తెలిపారు. గంగపుత్రుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. పాశం నర్సింహా మాట్లాడుతూ నన్ను జనరల్ సేక్రటరీగా నియమించిన వారికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ముదిరాజుల సంక్షేమానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో కొంతం కుమార్, రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**- టీయూడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ**



**చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తన నివాసంలో టీయూడబ్ల్యూజేఎఫ్ మూడవ మహాసభ వాల్ పోస్టర్ ను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం చేవెళ్ల డివిజన్ జర్నలిస్టులకు ప్రమాద బీమాకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో జర్నలిస్టుల ది కీలక పాత్ర అన్నారు. వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# దసరా కానుకగా 25 లక్షల ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు

**- హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి**

**చేవెళ్ల, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** 25 లక్షల ఉచిత ఎల్పిజి కలెక్షన్లు మహిళల ఆరోగ్యం గౌరవానికి గొప్ప వరమని భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందించిన శుభవార్త పట్ల చేవెళ్ల భారతీయ జనతా పార్టీ యువనేత, సామాజిక సేవకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ... దేశంలోని మహిళల సౌఖ్యానికి, ఆరోగ్యానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పీఎం ఉజ్జ్వల యోజన పీఎంయువై కింద కొత్తగా 25 లక్షల ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటించడం మహిళా శక్తికి గొప్ప వరం అన్నారు. ఈ నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా కనెక్షన్ల మొత్తం సంఖ్య 10.60 కోట్లకు చేరుతుందని తెలిపారు. మహిళలు పొగరహిత వంటగదుల్లో సురక్షితంగా వంట చేయగలిగేలా ఉజ్వల యోజన ఎంతగానో సహకరిస్తోందని ఇది కేవలం వంట గ్యాస్ పథకం కాదని, మహిళల ఆరోగ్యం, గౌరవం, సాధికారతకు ప్రధాన మంత్రి అందిస్తున్న ఒక మహత్తర బహుమతి అన్నారు. ప్రధాని మోదీ మహిళలను దుర్గా దేవిలా కొలుస్తారనడానికి ఇదే నిదర్శనం అని వైభవ్ రెడ్డి తెలిపారు. ఇకపై ప్రతి పేద కుటుంబ వంటగది వెలుగులు నిండుతుందని, కేంద్రం



తీసుకుంటున్న ఈ నిర్ణయం పేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# కోర్టు కేసు వివాదంలో ఉన్న స్థలానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన అధికారులు

**- కాసులకు కక్కుర్తి పడి ఇల్లు మంజూరు చేసిన అధికారులు**

**- తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు**

**- అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్న మున్సిపల్ అధికారులు**



**మొయినాబాద్: సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామ రెవిన్యూ పరిధిలో కోర్టు కేసు వివాదంలో ఉన్న స్థలానికి మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు సమయంలో లబ్ధిదారులకు అర్హతలు ఉన్నాయా లేవా? 40 నుంచి 60 గజాల స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించాకే ఇంద్రమ్మ ఇల్లును మంజూరు చేయాలి. కానీ ఇవేమీ పట్టనట్టు మొయినాబాద్ మున్సిపల్ అధికారులు కోర్టు వివాదంలో ఉన్న స్థలానికి ఇందిరమ్మ ఇల్లు ఎలా మంజూరు చేశారో వారికే తెలియాలి.. ? కోర్టు వివాదంలో ఉన్న స్థలానికి ఇల్లు మంజూరు చేయడాన్ని చూస్తుంటే లబ్ధిదారుల నుంచి భారీ ఎత్తున ముడుపులు అందుకొని ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేశారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. చిలుకూరు, హిమాయత్ నగర్ రెవిన్యూ గ్రామాల పరిధిలో కాసులకు కక్కుర్తి పడి మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కోర్టు వివాద స్థలంలో అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్నట్లు తనకు న్యాయం చేయాలని ఆగస్టు 12వ తేదీన బాధితుడు మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు వాపోతున్నారు. కోర్టు వివాదం లో ఉన్న స్థలానికి ఇందిరమ్మ ఇంటిని ఏ విధంగా మంజూరు చేశారని ప్రశ్నిస్తూ? బాధితుడు తనకు న్యాయం చేయాలని ఆగస్టు 29న ఫిర్యాదు చేశారు. కానీ ఇక్కడి మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసిన మున్సిపల్ అధికారులే పొరపాటు జరిగిందని తక్షణమే ఇందిరమ్మ ఇంటిని రద్దు చేస్తామని చెప్పారు గానీ ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోర్టు వివాదంలో ఉన్న స్థలంలోనే దర్జాగా ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేస్తుంటే సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేతులెత్తేశారు. అంతేకాకుండా తమకు చెందిన స్థలంలో అక్రమంగా ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేస్తున్నారని స్థానిక మొయినాబాద్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేసిన పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని బాధితుడు ఆరోపిస్తున్నారు. బాధితులకు అండగా నిలవాల్సిన మున్సిపల్, పోలీస్ అధికారులు అక్రమ నిర్మాణ దారులకు అంటగా నిలుస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణదారుల నుంచి భారీగా ముడుపులు అందుకొని అక్రమ నిర్మాణదారులకే అండగా నిలుస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నరని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**111జివోకు తుట్లు పొడుస్తున్న మున్సిపల్ అధికారులు**

జంట జలాశయాలైన ఉస్మాన్, హిమాయత్ సాగర్ ల పరిధిలో 84 గ్రామాలను క్లబ్ చేస్తూ 1993 నాటి ప్రభుత్వం జీవో111 ను విడుదల చేస్తూ చట్టం చేసింది. కాని మొయినాబాద్ మున్సిపాలిటీ అధికారులు 111జివోకు తూట్లు పొడుతూ అక్రమ నిర్మాణదారుల నుంచి భారీగా వసుళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు ఉన్నాయి. దీంతో మున్సిపాలిటీకి రావలసిన ఆదాయానికి భారీగా గండి పడుతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. జంట జలాశయాలకు పది కిలో మీటర్ల దూరం వరకూ ఎలాంటి ఎత్తైన నిర్మాణాలు, నీటి ప్రవాహానికి అడ్డుకట్టలు, నిర్మించరాదు.

మున్సిపాలిటీ పరిధిలోని వందల సంఖ్యలో భారీ భవంతులు అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నాయని నిత్యం ఏదో ఒక పత్రికల్లో కథనాలు వస్తున్న మున్సిపాలిటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదు. అక్రమదారుల నుంచి మున్సిపల్ అధికారులు భారీగా ముడుపులు అందుకొని అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నరని, ఇందుకు బాధ్యుడైన కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవ్యాయ్యాలకు అలవాటు పడిన మున్సిపాలిటీ అధికారులు మొయినాబాద్ లో జీవో నెం. 111లో ఉన్నప్పటికీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో బహుళ అంతస్తుల నిర్మానాలు యదేచ్ఛగా సాగిస్తున్నాయి. జీవోనెం 111 పరిధిలో చెక్ డ్యాములు కాంక్రీట్ వెల్స్, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టొద్దంటూ జీవో స్పష్టం చేస్తుంది. కానీ అధికారుల ధన దాహానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జీవోలు, చట్టాలు నిర్వీర్యమైపోయయి, బహుళ అంత స్తులనిర్మాణాలు చేపట్టడం నిషేధం. అయినప్పటికీ డబ్బే పరమావధిగా భావించి అవినీతి అధికారులు నిర్మాణదారులతో కుమ్మక్కై చట్టాలను కాలరాస్తూ ఆక్రమాలకు తెగబడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణదారుల కట్టడాలు రిసార్ట్స్, ఫామ్ హౌజ్ వర్ధిల్లుతున్నాయి. మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో హిమాయత్ నగర్ రేవున్యూ భారీ ఎత్తున అక్రమ భవంతులు నిర్మిస్తున్నారు. మున్సిపాలిటీ అధికారుల అలసత్వం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా అక్రమ నిర్మాణదారులకు చెందిన బహుళ అంతస్తులు మూడు పువ్వులు ఆరు కాయలు గా విరుజల్లుతున్నాయి. బిల్డర్లు మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. ఇలాంటి బహుళ అంతస్తుల నిర్మాణాలు విషయమై మున్సిపల్ అధికారి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నత అధికారులు స్పందించి అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి**

**పి.శ్రీధర్ బాధితుడు (హిమాయత్ నగర్)**

కోర్టు (కేసు నెంబర్ %ూా%16/2014)లోకేసు పెండింగ్ లో ఉన్నట్లు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేసి నిర్మాణ పనులు నిలిపివేయాలని, కోరిన పట్టించుకోవడం లేదు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు సాగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని బాధితుడు కోరుతున్నారు.



# శంషాబాద్ లో బైక్ దొంగల ముఠా అరెస్టు

**- బైకు చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల అరెస్టు**

**- వారి వద్ద నుండి 5 బైకులు స్వాధీనం రిమాండ్ తరలింపు**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** ఇంటిముందు పార్కు చేసి ఉన్న బైకులను చోరీకి పాల్పడుతున్న నిందితులను పోలీసులు అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో అదే గ్రామానికి చెందిన సార రమేష్ అతని ఇంటి ముందు తన స్పెండర్ బైక్ (%టూ 07 ఖీజీ% 4226), మరియు కాచారం గ్రామంలోని రాజు అనే వ్యక్తి తన ఫ్యాషన్ (%టూ 07 +ూ% 8953) ఇంటి ముందు పార్కు చేసి ఇంట్లోకి వెళ్ళగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బైకును చోరీ చేశారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నిందితులు మియాపూర్ కి చెందిన సంతోష్ దాస్, రాఘవేంద్ర, కాచారం గ్రామానికి చెందిన మైలారం శివకుమార్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5 బైకులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఈ నిందితులపై శంషాబాద్ పోలీస్ స్టేషన్ తో పాటు ఇతర పోలీస్ స్టేషన్లో కూడా బైకు దొంగల కేసులు ఉన్నాయన్నారు. బైకు దొంగల కేసులు ప్రతిభ కనబరిచిన ఎస్సై నరసింహ నాయక్ తో పాటు పోలీస్ సిబ్బంది విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్ రెడ్డి లను శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి, డిఐ పవన్ కుమార్ లు అభినందించారు.

# హనుమాన్ నగర్ కాలనీ వాసులకు న్యాయం చేస్తా

**- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా కృషి**

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** హనుమాన్ నగర్ వాసులకు పట్టాలు ఇప్పించడానికి తగిన చర్యలు తీసుకుంటానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ హనుమాన్ నగర్ వాసులు సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి తమ స్థలాలను అధికారులు ఇటీవల పరిశీలించారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమాన్ నగర్ 2లో నివసించే ప్రతి ఒక్కరికి పట్టాలు కేటాయించాలని, ఇప్పటికే పలుమార్లు అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అందుకు సానుకూలంగా ఉన్నారని, అధికారులు పేదలకు న్యాయం చేయడానికే స్థలాలను పరిశీలించాలని వారికి వివరించారు. స్థానికులు ఎవరు ఆందోళన చెందొద్దని వారందరికీ నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇల్లు పోతాయని ఎవరైనా చెప్పినా వదంతులు నమ్మొద్దని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు దక్కేలా తాను చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభల ఏర్పాట్లను పరిశీలించిన టిడబ్ల్యూజెఎఫ్ ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు ఒత్తుల రఘుపతి టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు**



**మహేశ్వరం, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)** ఈనెల 26న కందుకూరు మండల కేంద్రం శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించే టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని టిడబ్ల్యూజెఎఫ్ ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు ఒత్తుల రఘుపతి, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. ఈనెల 26న కందుకూరులో నిర్వహించే జిల్లా మహాసభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ పని చేస్తుందని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం దశ కృషి చేయడం జరుగుతుందని కార్యక్రమానికి వచ్చే మంత్రులకు జర్నలిస్టుల సమస్యలు వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలించాలని ప్రతి ఒక్కరు జర్నలిస్టు జిల్లా మహాసభలకు తరలివచ్చే విధంగా ఇప్పటి నుండే ప్రచారం మొదలు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ జిల్లా అధ్యక్షులు రఘుపతి, టిడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సైదులు, మహాసభల ఆహ్వాన కమిటీ ఉపాధ్యక్షులు గణేష్, ఆహ్వాన కమిటీ సలహాదారు కాజా పాషా, మహేశ్వరం ఆహ్వాన కమిటీ కన్వీనర్ శ్రీరాములు, మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహ, కార్యదర్శి సురేందర్, ఉపాధ్యక్షులు రాందాస్, ప్రచార కార్యదర్శి రాజేశ్వరి, రాజేంద్రనగర్ నియోజకవర్గం, చేవెళ్ల, షాద్నగర్ నగర్, మొయినాబాద్, ఆమనగల్, ఎల్బీనగర్ నుండి అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన పూజ

**యాలాల్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** యాలాల మండల పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో మొదటిసారిగా దసరా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని నెలకొల్పారు ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది పూజ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు పూజ కార్యక్రమంలో ఆగనూరు మాజీ సర్పంచ్ భీమప్ప యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి గ్రామ పెద్దలు అడ్వకేట్ శ్రీనివాస్ సాయి రెడ్డి వెంకటయ్య నర్సింలు మహేష్ గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు నేటి నుంచి దసరా పండుగ వరకు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి రోజు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు



# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- లంబాడీల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**

**- రాష్ట్రంలో లంబాడీలపై జరుగుతున్న కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి**

**- గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్.**




**పరిగి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని కుల్కచర్ల మండలంలోని లాల్ సింగ్ తండా నుండి గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ధర్నా కోసం హైదరాబాద్ వెళుతున్న వారిని తన నివాసంలో ఉదయం 5:30 కు అరెస్టు చేసి కుల్కచర్ల పోలీస్ స్టేషన్ కి తరలించారు. గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే కుట్రలకు తంత్రాలు అలాగే అసభ్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు సోయం బాపురావు లను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటిముందు నిరసన తెలుపుతూ వినతిపత్రం ఇవ్వడానికి రాజ్యాంగబద్ధంగా వెళుతున్న సంఘ నాయకులను ఇలా అక్రమంగా అరెస్టు చేసే పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం చాలా దుర్మార్గం అని, అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, గిరిజనుల మధ్య రచ్చ పెడుతున్న వారిపై చట్టరిత చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని బంజారా లంబాడి సుగాలి లు రాజ్యాంగబద్ధంగానే ఎస్టి జాబితాలో చేర్చబడ్డారని 26 సంవత్సరాలు లంబాడీలే రిజర్వేషన్ కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకమీదట ఎవరైనా లంబాడీల జోలికి వస్తే ఊరుకునేది లేదని దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. లేనియెడల గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలో ధర్నాలు చేపడతామని ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బలరాం నాయక్ కుల్కచర్ల మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసు నిందుతుడి అరెస్ట్

**-బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**-వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్**



**తాండూర్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి : -** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఆదివారం జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని పట్టణ పోలీస ులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సిఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని చించోల్లి చౌరస్తా వద్ద పంది మాంసం విక్రయిస్తున్న ఇందిరానగర్ కు చెందిన పిచ్చకుంట్ల పద్మమ్మ (40) సంవత్సరాల మహిళ ను తాండూర్ మండలం చింతామణి పట్నం గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల వెంకటి, అలియాస్, వెంకటయ్య అనే వ్యక్తి అట్టి మహిళను దారుణంగా హత్య చేసినట్లు నిర్ధారణ కావడంతో అదుపులోకి తీసుకొని నేరస్తుడిపైన క్రైమ్. నం 216/2025 యు ఎస్ 103(1), 303(2)బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ చెప్పారు. కేసుకు సంబంధించిన వివరాలు ఆదివారం 21 సెప్టెంబర్ 2025 నాడు మధ్యాహ్నం అందాజ 1 గంటలకు నేరస్తుడు పిచ్చకుంట్ల వెంకటి, అలియాస్, వెంకటయ్య అనే నేరస్థుడికి మృతురాలు పిచ్చకుంట్ల పద్మమ్మ స్వయానా మేనత్త వరుస కావడంతో కొద్దికాలం క్రితం ఉన్న పాత కక్షను మనసులో ఉంచుకొని ఎలాగైనా అంతమొందించాలనే పథకం ప్రకారం తన వెంట తెచ్చుకున్న గొడ్డలితో ఆమె తల, ఇతర శరీర భాగాలపై విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేసినట్టు చెప్పారు. అపస్మారస్థితిలోకి వెళ్లిన మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు, నల్లపూసల దండలను దొంగిలించుకుని అక్కడి నుండి పారారైనట్లు వివరించారు. ఇది గమనించిన కొంతమంది స్థానికులు రక్త గాయాలతో ఉన్న మహిళా పిచ్చకుంట్ల పద్మమ్మను తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టరు మహిళకు చికిత్స అందించే క్రమంలో ఆ మహిళ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడం జరిగిందని సిఐ వెల్లడించారు . ఇట్టి విషయంపై మృతురాలు పిచ్చకుంట్ల పద్మమ్మ పెద్ద కుమారుడు పిచ్చకుంట్ల వెంకటేష్ తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు పిచ్చకుంట్ల వెంకటి పైన హత్య, దొంగతనం నేరం పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

## యాలాల్ వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

**- బిఆర్ఎస్ యాలాల్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి**
**- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**



**యాలాల్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో అవినీతినిపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రదీప్ జైన్ ను కలిసి వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్త పత్రికలలో వచ్చిన కథనాలు అదేవిధంగా యాలాల్ మండల్ పిఎసిఎస్ సీఈవో చైర్మన్ లపై అవినీతి ఆరోపణలు రావడం జరిగింది అన్నారు 54 లక్షల రూపాయలతో మండలంలో ప్రభుత్వం రైస్ మిల్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయగా వాటిని వినియోగించకుండానే రైస్ మిల్ ఏర్పాటు చేయకుండానే డబ్బులు కట్టబెట్టారని అన్నారు ఈ విషయంపై విచారణ చేపట్టి అవినీతి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి కృష్ణ కుమార్ వెంకటయ్య ఆనంద్ కుమార్ రెడ్డి ఉన్నారు

## డాక్టర్ కావాలన్నా కళ నెరవేరింది

**-ఉచిత మెడికల్ సీట్ సాధించిన ఆదిత్య వర్ధన్**
**-అభినందించిన ప్రభుత్వ చీఫ్ మహేందర్ రెడ్డి**
**-మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి**



**తాండూర్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా యాలాల మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన బి పద్మ, నర్సింలు( సాక్షి విలేఖరి ) దంపతుల కుమారుడు బి ఆదిత్య వర్ధన్ 2024- 25 విద్యా సంవత్సరంలో నిర్వహించిన నీట్ లో పరీక్షలో ర్యాంకు సాధించి ఉచితంగ ఎంబిబిఎస్ సీటు సాధించాడు. దీంతో హైదరాబాదులోని పీఎంఆర్ మెడికల్ కళాశాలలో ఉచితంగా సీటు పొందడంతో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి లను వేరువేరుగా కలిసిన సాక్షి రిపోర్టర్ నర్సిములు తన కుమారుడికి పిఎంఆర్ మెడికల్ కళాశాలలో ఉచితంగా మెడికల్ సీటు వచ్చిందని చెప్పడంతో ఆదిత్య వర్ధన్ ను అభినందించినట్లు నర్సింలు చెప్పారు. తన కుమారుడిని డాక్టర్ ను చేయాలన్న కళ అందరి ఆశీర్వాదముతో నిజమైందని చెప్పారు.



# నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారి

### స్వశక్త పరివార్ అభియాన్ వైద్య ఆరోగ్య శిబిరం, - 189 మందికి చికిత్సలు.డాక్టర్ జ్యోతి,



**ధారూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారి స్వశక్త పరివార్ అభియాన్ వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ జ్యోతితెలిపారు. ఈ వైద్య శిబిరం సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ...ఇలాంటి శిబిరాలు నిర్వహించడం వల్ల ప్రజలకు ఎంతో ఆరోగ్యకరమైన మేలు జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత డాక్టర్లు వ్యాధులకు గర్భకోశ వ్యాధులు,ఎముకల వ్యాధులు కన్ను, చెవి, ముక్కు, గొంతు, చర్మ సంబంధ వ్యాధులు, మానసిక వ్యాధులు, అధిక రక్తపోటు,మధుమేహం, క్యాన్సర్ మరియు ఇతర అన్నిరకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, చికిత్సలు చేసి,మందులు పంపిణీ చేశారు.అలాగేఈ శిబిరంలో మహిళలు పురుషులు మొత్తము 189 కి రిజిస్ట్రేషన్ చేసి ఎత్తు, బరువులు,హీమోగ్లోబిన్, అధిక రక్తపోటు,మధుమేహం, ఇతర రక్త పరీక్షలు నిర్వహించి మహిళ లకు నెలసరి సంబంధ సమస్యలకు మానసిక సమస్యలకు కౌన్సిలింగ్ ఇచ్చి, కొందరిని ముందస్తు జాగ్రత్త కోసం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసినాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మౌనిక, గైనకాలజిస్ట్,డాక్టర్ హిమబిందు,జనరల్ మెడిసిన్, డాక్టర్ దివ్య,ఎముకలు వైద్య నిపుణులు,డాక్టర్ ఉష,కంటి వైద్య నిపుణులు,డాక్టర్ ప్రశాంతి,మానసిక వ్యాధి నిపుణులు,డాక్టర్ ప్రసన్న చర్మ వ్యాధి నిపుణులు,డాక్టర్ యశశ్వని చెవి,ముక్కు,గొంతు వ్యాధి నిపుణులు,మహ్మద్ అలీ సి హెచ్ ఓ ,రేణు కుమార్ హెచ్ ఇ,విజయ భాస్కర్, డీపీఎమ్ఓ రాజేందర్, జంగయ్య,ఉమ,సూపర్ వైజర్లు,ఆసుపత్రి సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేశం,టెంట్,టేబుల్స్, కుర్చీలు టెంట్ హౌస్ కు సంబంధిత వస్తువులకు తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయించగా వైద్య శిబిరంలో ప్రజలకు మంచి మందులు ఇవ్వాలనే ఉద్దేశంతో గణేష్, మందులకు తను సహాయం చెయ్యగా ఎల్లప్ప వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లకు సిబ్బందికి భోజనం ఏర్పాటు చేయించారు.



# ప్రజాసేవలో ఆయనకు లేరు మరొక్కరు సాటి



**ధారూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** కృషి ఉంటే మనుషులు గొప్ప ఋషులు అవుతారు మహా పురుషులు అవుతారు. తరతరాలకు తరగని వెలుగవుతారు. మారుమూల గ్రామం అయినా నాగసముందర్ గ్రామంలో జన్మించి చిన్న వయసులోనే హైదరాబాద్కుచిన్న వయసులోనే హైదరాబాద్ కు వెళ్లి స్థిరపడి నిత్యం ప్రజా సేవలో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు ప్రజలకు అందిస్తూ ముందుకు పోతున్నాడు.తమ నివాసం ఉంటున్న నియోజకవర్గంలో పిలిస్తే పలికే అన్న సలావ్ ద్దీన్ హైదరాబాదులోని కూకట్ పల్లి నియోజకవర్గం లోని పాతె నగర్ లో భారీ వర్షాల నేపథ్యంలో ఇటీవల వచ్చిన వరదల సమయంలో అదరకుండా బెదరకుండా తన మిత్ర బృందంతో కలిసి సహాయక చర్యలు పాల్గొన్నారు.వరద ముప్పుతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు నిత్యవసర సరుకులు తినడానికి తిండి వంటకాలను ఓ నాలుగు పయల బండి పై పెట్టుకొని వరద పారుతున్న భయపడకుండా ప్రజలకు భోజనాన్ని అందించారు. అలాగే అనేకమందికి సహాయ సహకారాలు అందిస్తూ పేద ప్రజలకు సహాయం చేయడంలో ఆయనకు ఆయనే సాటి మరొకరు లేరు ఎవరు అని చెప్పవలసింది. నిరుపేదలకు ఎమ్మెల్యే ద్వారా సహాయ సహకారాలు అందించడం అవకాశం ఉన్నచోట ఎంపీలు, ఎమ్మెల్యేలు,కార్పొరేటర్లు కు చేదోడు వాదోడుగా ఉంటూ వాళ్ల ద్వారా నిరుపేదలకు సహాయం అందించడంలో ఈయన గొప్ప. కూకట్పల్లి నియోజకవర్గం ఫాతె నగర్ లో ఉంటూ అక్కడ అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననాలు పొందారు. అక్కడే కాకుండా తను జన్మించిన గ్రామానికి కూడా సేవ చేయాలని ఉద్దేశంతో అప్పుడప్పుడు అన్న ఆపద అంటే నేనున్నాను సమస్య ఏమిటో తన దృష్టికి తీసుకురావాలని అంటున్నారు. సమస్య ఏదైనా వచ్చినప్పుడు గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ లో గ్రామంలో ఈ సమస్య ఉంది దాతలు ఎవరైనా తనకు తోచినంత సహాయం చేయాలని అడగగా గ్రామంలో మొదటి స్థానం ఆయనదే ఆయనే మహ్మద్ సలవ్ ద్దీన్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో కలిసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈయన సేవకు గాని ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్ల చేతుల మీదుగా సేవ పురస్కారాలు అందుకున్నారు. ఈ యువ నేత నిత్యం ప్రజలలో ఉంటూ అందర్నీ ఆప్యాయతగా పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న పాతే నగర్ లోనే కాకుండా తన స్వగ్రామం నాగసముందర్ గ్రామంలో కూడా తనకు తోచినంత సహాయ సహకారాలను అందించడం మొదలుపెట్టారు. మంచికి మారుపేరు సంపాదిస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామంలో అందరూ మంచి విద్యను అభ్యాసించి మంచి చదువులు చదువుకొని ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని గ్రామం నుండి ఒక వ్యక్తి ఉన్నతమైన స్థానానికి వెళితే ఆ వ్యక్తికే కాదు మన గ్రామానికి కూడా మంచి పేరు ప్రాఖ్యాతలు వస్తాయని ధనం కంటే విద్య గొప్పది అని అంటున్నారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మైనార్టీ నియోజకవర్గం అధ్యక్షులు మహమ్మద్ సలావ్ ద్దీన్,బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ లోని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ సతీష్ గౌడ్ తో కలిసి బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు. ఆయనతోపాటు అన్వర్,సామద్,రవికుమార్ ,సురేందర్,నాయుడు, తదితరులు పాల్గొన్నారు.




# పదవి విరమణ పొందిన సీసీ సరళకు సన్మానం

### ఘనంగా సన్మానించిన జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి డిపిఎం ఏపీఎం సమైక్య సిబ్బంది

**బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** పదవి విరమణ ప్రతి ఉద్యోగకి సహజము అని జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి డిపిఎం శేఖర్ ఏపీఎం పద్మారావ అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం రోజు సమైక్య కార్యాలయంలో పదవి విరమణ పొందిన పిసి సరల నర్సింలు దంపతులను వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి డిపిఎం శేఖర్,ఏపీఎం పద్మారావు, సమైక్య ఇబ్బంది సీసీలు ఘనంగా శాలువా పూలమాల మెమొంటుతో సన్మానించారు. ఈ సందర్భంలో జిల్లా అధ్యక్షురాలు, ఏపిఎం, బిపిఎం, సీసీలు మాట్లాడుతూ సీసీగా ఇన్ని రోజులుగా పనిచేసింది మరువలేమని అన్నారు. ఉద్యోగం పొందిన ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనేది తప్పనిసరి అని పేర్కొన్నారు. వారు మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. వారితో పని చేసిన సీసీలు కూడా పనిచేసిన అనుభవాల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం శివ, డిస్టిక్ యూనియన్ లీడర్ సత్యనారాయణ, ప్రభు,బాల్ రాజ్, సీసీలు భీమ్య నాయక్ , కవిత, సేవ్య నాయక్,అంబయ్య,కృష్ణ, నర్సమ్మ,సుల్తానా,జగదీష్, కల్పన సచిన్, మండలసమైక్య కోశాధికారులు, వివో లు,తదితరులు పాల్గొనడం జరిగింది.



# మార్కెట్ కమిటీ ద్వారా పత్తి కొనుగోలు చేస్తాం

## ఫర్నిచర్ కు రెండు లక్షల నిధులు మంజూరు ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి



**బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మార్కెట్ కమిటీ ద్వారా వచ్చే సీజన్లో పత్తి కొనుగోలు చేస్తామని, ఫర్నిచర్ కు రెండు లక్షల నిధులు మంజూరు అయ్యాయని బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం రోజు మార్కెట్ కమిటీ సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే సీజన్లో పత్తి కొనుగోలు కూడా ఏఎంసీ కమిటీ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీకి సంబంధించిన ఫర్నిచర్ రెండు లక్షల నిధులు మంజూరయ్యాయి వెంటనే ఫర్నిచర్ ను కొనుగోలు చేస్తామని అన్నారు. బషీరాబాద్ మార్కెట్ కి సంబంధించిన అభివృద్ధి విషయంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఏఎంసి సెక్రెటరీ ఎం సిద్ధమ్మ, డైరెక్టర్ మహేందర్ రెడ్డి, కే నరేష్, మునీర్, పాండురంగం, అనూప్, సత్యం, హనుమంతు, వనమాల, పెంటప్ప, నరేష్ రాథోడ్, మార్కెట్ కమిటీ సిబ్బంది రాములు, శివ, బుచ్చిరెడ్డి, వివిధ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ మృతి

**-తాండూరు మాతా శిశు ఆసుపత్రిలో ఘటన**

**-ఆసుపత్రి ముందు గర్భిణీ బంధువుల ఆందోళన**





**తాండూరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో అఖిల (23)అనే నిండు గర్భిణి మహిళా ప్రసవ వేదనతో వచ్చి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గర్భిణీ మహిళ బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం రావులపల్లి గ్రామానికి చెందిన అఖిల అనే మహిళా రెండవ ప్రసవం కోసం ఆదివారం రోజు అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో తాండూర్ లోని మాతా శిశు ఆసుపత్రికి తీసుకుచ్చారు. అయితే అఖిలను పరీక్షించిన వైద్యురాలు మంజుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా అట్టి గర్భిణీ స్త్రీ కి ఒక్కసారిగా బీపీ పెరగడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లి సోమవారం తెల్లవారుజామున పండంటి బిడ్డకు జన్మనియాల్సిన ఆ మహిళ తీరనిలోకలకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రసవం కోసం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఆసుపత్రికి వస్తే వైద్యులు పట్టించుకోకపోవడంతోనే అఖిల మృతి చెందినట్లు , వైద్యుల నిర్లక్ష్యం పై బాధితులు శవంతో ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. బాధితుల ఆందోళనతో దిగివచ్చిన ఆసుపత్రి ఆర్ఎంఓ అనిల్ కుమార్ రెడ్డి బాధితుల ఫిర్యాదు మేరకు డ్యూటీలో ఉన్న డాక్టర్ మంజులపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు.

# మహిళలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు,

**-హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడపరాదు.**

**-అత్యవసర సమయంలో 100 డయల్ చేయాలి,**

**-బాల్యవివాహాలు చేయరాదు,**

**-తల్లిదండ్రులను వేధించరాదు,**

**-ధారూర్ ఎస్ఐ ఎస్, రాఘవేందర్,**

**ధారూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** మహిళలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ధారూర్ ఎస్ఐ ఎస్, రాఘవేందర్,అన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ,కే నారాయణరెడ్డి,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ఆదేశాల మేరకు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో వికారాబాద్ జిల్లా పోలీస్ కళాబృందం తో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ,రాఘవేందర్ మాట్లాడుతూ.... హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపారాదని హెల్మెట్ పెట్టుకోవడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చు అని అత్యవసర సమయంలో పోలీస్ ల సహాయం కొరకు వెంటనే 100 డయల్ చేసి పోలీస్ ల సహాయం పొందాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెండ్లిలు చేయాలని బాల్యవివాహాలు చేసి వారి భవిష్యత్ తో ఆడుకోవద్దని సూచించారు.బాల్య వివాహాలు చేస్తే చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ప్రేమతో చూసుకోవాలని తల్లిదండ్రులను వేధిస్తే చర్యలు ఉంటాయని గ్రామంలో అంటరానితనం అమానుష్యం అందరూ సమానమే అని భావించాలని ఎస్ఐ అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోకూడదని మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కాకూడదని మోసపూరితమైన కాల్స్, మోసపూరితమైన మెసేజ్ లు వస్తే అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా సైబర్ క్రైమ్ వలలో చిక్కుకోకూడదని అన్నారు.గ్రామంలో సీసీ కెమెరాలు ఉంటే మంచిదని మాదకద్రవ్యాలు వాడకూడదని ఎవరైనా ఫోన్ లు తప్పిపోతే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ 2 గోపాల్,వికారాబాద్ జిల్లా పోలీస్ కళాబృందం,గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు సమస్యను తీర్చండి స్పీకర్ ను కోరిన మైలారం కొత్త తండా వాసులు,



**ధారూర్ సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి)** స్వతంత్రం వచ్చిన ప్రభుత్వాలు మారిన తీరని సమస్య తండా కు వెళ్లాలంటే నరకయాతన స్వాతంత్రం వచ్చిన నాటి నుండి మైలారం కొత్త తండా కు రోడ్డు లేని దుస్థితి ఇటు అడవి ప్రాంతం అటు రైల్వే లైన్ వర్షాకాలం వస్తే అధోగతి బురదమయంరోడ్డు సమస్యలు తీర్చండి అని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను వేడుకున్న తండావాసులు మండల అధ్యక్షుడు మాన్సింగ్ ఆధ్వర్యంలో స్పీకర్ కు వినతిపత్రం ఇచ్చిన తండావాసులు సానుకూలంగా స్పందించి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని అధికారులకు ఆదేశం హర్షం వ్యక్తం చేసిన తండావాసులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాన్సింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రాములు, అనంతయ్య,కృష్ణయ్య,రవి నాయక్,సురేష్,ప్రసాద్, బుజ్జాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో తాగునీటి సమస్య పరిష్కారానికి బిజెపి కృషి



**యాలాల్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** సెప్టెంబర్ 17- మన దేశ ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా 15 రోజుల సేవ పక్షం కార్యక్రమాల్లో భాగంగా యాలాల మండలలానికి సంబందించిన దేవనూర్ గ్రామం దేవుల తండా గ్రామపంచాయతీగా కొత్త గ్రామంగా ఏర్పాటు కావడం తో అక్కడ నీటి సమస్య ఉండడం జరిగింది.సమస్య తెలుసుకొని ఈరోజు మండల అధ్యక్షులు ఆకుల శివకుమార్ ఆధ్వర్యంలో కొత్త బోరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.ఆయన మాట్లాడుతు దేవుళ్ళ తండాలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కావడం అలాగే మొదటిసారిగా చేవెళ్లఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కేటాయించిన నిధులతో బోర్ వేయడంతో జరిగిందని అన్నారు తండాకు చెందిన సీనియర్ నాయకుడు కిషన్ నాయక్ మరియు తండాలో ఉన్న కార్యకర్తలు తండావాసులు ఆనందం వ్యక్తపరచడం జరిగింది. దీనికి ముఖ్య పాత్ర పోషించిన భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీపీ జిల్లా కన్వీనర్ బాలేశ్వర గుప్తా గారి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది .ఎంపీ నిధులు తీసుకురావడం వలన మండలంలో ఉన్న 7 గ్రామపంచాయతీలో ఏడు బోర్లు వెయ్యడం ప్రతి గ్రామపంచాయతీలో విజయవంత %శీ% గా నీళ్లు పడడం శుభ సూచికం అని మండల అధ్యక్షుడు ఆనందం . వ్యక్తపరిచారు అలాగే గౌరవ శ్రీ %వీూ% కొండా విశ్వేశ్వర్ రెడ్డి మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవుల తండా గ్రామ యువ నాయకుడు అంగోత్ కిషన్ నాయక్ జిల్లా %ూు% మోర్చా రమ్య నాయక్ దేవనూర్ సీనియర్ నాయకులు గుడ్ల చంద్రయ్య మోహన్ నాయక్ గ టాకర్య నాయక్ దేవనూర్ యువ నాయకుడు నరేందర్ గౌడ్ శ్రీను నాయక్ గోవింద్ నాయక్ తండా కార్యకర్తలు తండా వాసులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఫర్నిచర్ కు రెండు లక్షల నిధుల్లు మంజూరు

### ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి

**బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మార్కెట్ కమిటీ ఫర్నిచర్ కు రెండు లక్షల నిధులు మంజూరు అయ్యాయని బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం రోజు మార్కెట్ కమిటీ సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే సీజన్లో పత్తి కొనుగోలు కూడా ఏఎంసీ కమిటీ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీకి సంబంధించిన ఫర్నిచర్ రెండు లక్షల నిధులు మంజూరయ్యాయి వెంటనే ఫర్నిచర్ ను కొనుగోలు చేస్తామని అన్నారు. బషీరాబాద్ మార్కెట్ కి సంబంధించిన అభివృద్ధి విషయంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఏఎంసి సెక్రెటరీ ఎం సిద్ధమ్మ, డైరెక్టర్ మహేందర్ రెడ్డి, కే నరేష్, మునీర్, పాండురంగం, అనూప్, సత్యం, హనుమంతు, వనమాల, పెంటప్ప, నరేష్ రాథోడ్, మార్కెట్ కమిటీ సిబ్బంది రాములు, శివ, బుచ్చిరెడ్డి, వివిధ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.